C-000364

ol. I

No. 1

10th August, 1983.
(Wednesday)
19th Sravan 1905 S.E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### CONTENTS

PAGES

Condolence Motions:

re: (1) Demise of Sri Anjeneyulu, Minister and Member of Andhra Pradesh Legislative Assembly. ... 1

re: (2) Demise of Sri T. Panchajanyam, Deputy Chairman, Andhra Pradesh Legislative Council. .. 5

re: (3) Demise of Sri Nallapati Venkataramaiah, former Member of Andhra Pradesh Legislative Assembly. .. 5

re: (4) Demise of Sri R. Vemanna former Member of Andhra Pradesh Legislative Assembly. .. 6

re: (5) Demise of Sri S.R.T.P.S. Veeraparaju, former Member of Andhra Pradesh Legislative Assembly. .. 7

re: (6) Demise of Sri G. Narayana Reddy, former Member of Andhra Pradesh Legislative Assembly. .. 7

re: (7) Demise of Sri Peta Bapaiah, former Member of Andhra Pradesh Legislative Assembly. .. 8

re: (8) Demise of Sri Sirla Brahmayya, former Member of Andhra Pradesh Legislative Assembly. .. 9

re: (9) Demise of Sri K. Srinivasa Rao, former Member of Andhra Pradesh Legislative Assembly. .. 9

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1985

37—

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| **Speaker:** | .. Sri T. Satyanarayana. |
| Deputy Speaker : | .. Sri A. Bheem Reddy. |
| **Panel of Chairmen:** | .. 1. Sri N. Venkataratnam. |
| | 2. Sri H. Padmanabham |
| | 3. Sri Ch. V. Ramajogaiah. |
| | 4. Smt. Grandhi Madhavi. |
| | 5. Sri M. Narayana Rao. |
| | 6. Smt. M. Swarajyam. |
| **Secretary:** | .. Sri E. Sadasiva Reddy. |
| **Deputy Secretary:** | .. 1. Sri M. Viswanadham. |
| | 2. Sri A.V.G. Krishna Murthy. |
| Assistant Secretaries: | .. 1. Sri N. Pattabhirama Rao. |
| | 2. Sri C. Venkatesam. |
| | 3. Sri P. Satyanarayana Sastry. |
| | 4. Sri P.V.K.L.N.V. Raghava Sarma. |
| | 5. Sri K.V.N. Appa Rao. |
| | 6. Sri V.V. Subrahmanyam. |
| | 7. Sri V.V. Bhaskara Rao. |
| Chief Reporter: | .. Smt. M. V. S. Jayalakshmi. |

## THE
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

First Day of the Third Session of the

Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 10th August, 1983.

The House met at 3-00 of the Clock in the Evening.

(Mr. Speaker in the Chair)

### CONDOLENCE MOTIONS

re: Demise of Sri Eli Anjaneyulu, Minister and Member of A. P. Legislative Assembly.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు):— గౌరవనీయులైన సభాపతి గారికి, గౌరవనీయులైన సభ్యులందరికి నమస్కారము. ఈనాడు ఈ సభా ప్రారంభోత్సవములో మీ అందరికి కూడా నా తరపున అభినందనలు తెలియచేస్తూ ఒక సంతాప తీర్మానం ప్రవేశ పెట్టడానికి నా బాధను వ్యక్తం చేస్తూ ఆ తీర్మానం చదువుతున్నాను:

ఆంధ్రప్రదేశ్ విధాన సభా సభ్యులు గౌరవనీయులు శ్రీ ఈలి అంజనేయులు అకస్మిక మరణం పట్ల ఈ సభ తీవ్ర సంతాపమును వెలిబుచ్చుచూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నది.

Mr. Speaker;— Motion moved,

శ్రీ ఎన్. టి. రామారావు:— అధ్యక్షా, శ్రీ ఈలి అంజనేయులుగారికి నాకు నేను ఈ రాజకీయ వాతావరణములోనికి రాక ముందు పరిచయము లేనప్పటికి ఆ తరువాత కలిగిన కొద్ది సహచర్యముతో ముఖ్యంగా ప్రజలందరు కూడా ఎంతో ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటించిన తరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చినప్పుడు నా మంత్రివర్గంలో వారు సభ్యులుగా ఉన్న ఆ కొద్ది కాలములో వారిని కొంత అర్థము చేసుకోవడం జరిగింది. సామాన్య మానవుడుగా జన్మించిన ఒక వ్యక్తి ఏ విధంగా తన యొక్క జీవితాన్ని సంఘ సేవకు ప్రజల సంక్షేమానికి సాంఘిక ప్రయోజనాలకు ఏ విధంగా సమాజికాభి వృద్ధికి తోడ్పడగలదో వారియొక్క ప్రవర్తనతో నాకు ఒక అనుభూతి కలిగిందని సభ వారికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఆయన మంచి వ్యక్తి. ముఖ్యంగా

దేవాదాయశాఖ ఎవరికి ఇవ్వాలి అని ఆలోచించినప్పుడు వారి దైవ చింతన వారి నిండుతనము వారి పవిత్రమైన సాంప్రదాయము చూస్తే వారు దానికి తగినవారు అని నాకు బాగా నమ్మకం కలిగి అది వారికి అప్పగించడం జరిగింది. దానిని అప్పగించినపుడు వారు ఎంతో చిత్తశుద్ధితో మానవ సేవయే మాధవసేవ అనే పరమార్థ స్వరూపాన్ని అన్ని చోట్ల చూసుకుని వారు ఆ కొద్ది కాలము ఏ విధంగా దానిని నిర్వర్తించారో నాకు తెలుసు. అటువంటి సహృదయుడుని పోగొట్టుకున్నందుకు, ప్రజాసేవయే పరమార్థముగా తలంచుచున్న నాకు వారు ఈ సమయములో దూరమైనందుకు నా సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. ఎంతో సంఘాభ్యుదయం జరగాలని అమలు పరచాలని అనుకుంటున్న ఈ తరుణంలో వారు లేకపోవడం మనకు తీరనిలోటు అనిపిస్తున్నది. అటువంటి నా బాధను వ్యక్తం చేస్తూ వారి స్మృతి చిహ్నంగా వారి పట్ల మాకు ఉన్న గౌరవాన్ని పురస్కరించుకుని వారి స్థానాన్ని వారి సతీమణికి కల్పించి భర్తీ చేయడం జరిగింది. వారు ఈ సభలో ఉన్నారు. ఆమెకు ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఈ శాసనసభ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేస్తున్నది.

శ్రీ ఎ. మదన్ మోహన్ (సిద్దిపేట):— అధ్యక్షా, శ్రీ ఈలి అంజనేయులు గారితో గత 10 సంవత్సరాలుగా నాకు ప్రత్యేకంగా పరిచయం ఉంది. వారు ప్రజా జీవితంలో చాల వరకు ఎన్నో కార్యక్రమాలు తలపెట్టి చిత్త శుద్ధితో చేస్తూ ఉండేవారు. నిజంగా చెప్పాలి అంటే వారు మా కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా చాల సంవత్సరాలుగా పనిచేసినారు. పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎట్లా అయితేనేమి మొన్నటిసారి తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థిగా నిలబడి పెద్ద మెజారిటీతో ప్రజలందరి మన్నన ఆదరాభిమానాలతో గెలిచి వారు ఈ ప్రభుత్వంలో కొద్ది కాలము మంత్రిగా ఉన్నారు. వారు చాల సౌమ్యులు. చిత్తశుద్ధితో వారి పనిని వారు చేసే వారు. వారు ఈనాడు మనలో లేకపోవడం హఠాత్తుగా మరణించడం నిజంగా ఈ సభలో ఒక లోటుగా మేము భావిస్తూ ఉన్నాము. నా తరపున మా పార్టీ తరపున వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాడ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరికల్):— అధ్యక్షా, శ్రీ ఈలి అంజనేయులు మినిష్టరు అయి ఇంకా కొంత కాలం రాష్ట్ర ప్రజలకు సేవచేసే అవకాశం లేకుండా మరణించడం చాలా విచారకరం. వారి యొక్క మరణం పట్ల మా పార్టీ తరపున వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి మా సానుభూతిని తెలియజేస్తున్నాము.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలి (సుజాతానగర్):— అధ్యక్షా, శ్రీ ఈలి అంజనేయులు సహృదయుడు. వారు ఇదివరలో ఈ శాసన సభలో కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. సమస్యల పట్ల సునిశితమైనటువంటి విమర్శనా శక్తి వారిలో ఉండేది. పట్టుదలతో కార్యదీక్షతో తనకు అప్పగించినటువంటి పనిలో చిత్త

శుద్ధితో నిమగ్నమయి నిర్వర్తించేవారు. చక్కని సలహాలు ఇచ్చేవారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నా సాంఘిక సేవా కార్యక్రమాలలో మనం అంతా ఒకటే అనే భావాన్ని వ్యక్తం చేసే వారు శ్రీ ఈలి అంజనేయులు, కొత్త పార్టీలోనికి వచ్చి బాధ్యతాయుతమైనటువంటి హోదాలోనికి వచ్చిన తరువాత వారు కేబినెట్ హోదాలోనికి వచ్చిన తరువాత వారి మరణం చాల నష్టదాయకమైనటువంటిది. వారి మరణానికి నేను కమ్యూనిస్టు పార్టీ తరఫున సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—గౌరవనీయులైన అధ్యక్షా, 3-10 p.m.
ఈనాడు యీ బడ్జెటు సమావేశాలలో మొట్టమొదటిసారిగా సమావేశమయిన మనము మొదట రోజునే యిటువంటి సంతాప తీర్మానం తీసుకురావలసిన పరిస్థితి యేర్పడడం దురదృష్టకరమైన విషయం. గత సమావేశంలో మన ముందు, మన మధ్య ఉన్న శ్రీ అంజనేయులుగారు ఈనాడు లేకపోవడం దైవ సాన్నిధ్యం చేరడం చాలా విచారకరమైన విషయం. 1972లో ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం సందర్భంగా శ్రీ అంజనేయులుగారితో పరిచయం యేర్పడింది. శ్రీ అంజనేయులుగారు నిండుకుండ. నిండుకుండ తొణకదనే సామెత ఉండేది. వీరిని చూస్తే ఆ సామెత మనకు నిజం, అనిపిస్తుంది; తాడేపల్లిగూడెంలో ప్రజాబాహుళ్యంలో నుంచి పేరు సంపాదించి, స్థానిక స్వపరిపాలనలో అధ్యక్షులుగా ఉంటూ తర్వాత శాసన సభకు యెన్నిక అయినప్పటికీ ప్రజలతో నిత్య సంబంధాలు పెట్టుకొని సమస్యలను పరిష్కారం చేసిన వ్యక్తి శ్రీ అంజనేయులు గారు అందరికీ చిరపరిచితులు. దేవదాయ మంత్రిఅయిన తర్వాత ఆఖరి రోజులలో వారి ఆఫీసుకు వచ్చి వారిని కలిసి, మా గ్రామములో నిర్మించేటటువంటి శ్రీరామ కోదండరామస్వామి దేవాలయానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కావాలని, ఆలస్యం జరుగుతోందని అంటే వారు నన్ను అక్కడ బలవంతంగా కూచోబెట్టి నేనక్కడ ఉండగానే ఉత్తర్వులు తెప్పించి నా చేతికి యిచ్చి వెళ్ళినారు. ఆ తర్వాత వారు ఆసుపత్రిలో చేరడం దురదృష్టవశాత్తు చనిపోవడం జరిగింది. వారి అకాల మరణానికి మా బి. జె. పి. పార్టీ తరపున సంతాపాన్ని తెలియజేస్తూ సభా నాయకులు ప్రవేశ పెట్టిన యీ తీర్మానాన్ని సమర్థిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) : — సభా నాయకులు ప్రవేశ పెట్టిన యీసంతాప తీర్మానాన్ని బలపరుస్తూ మిత్రులు శ్రీ ఈలి అంజనేయులు గారి మరణం సందర్భంలో నా తరపున, మా పి.డి.ఎఫ్. పార్టీ తరపున సంతాపాన్ని తెలుపుతూ వీరి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వీరి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی :-- جناب اسپیکر صاحب - جو قرار داد اس اسمبلی میں پیش کی گئی ھے اس کے لئے میں اور میری پارٹی کی جانب سے پوری پوری تائید کرتا ھوں اور پسماندگان کے ساتھ اظہار ھمدردی کرتے ھوئے انکے سوگ میں اپنے آپ کو شریک کرتا ھوں ۔

మిస్టర్ స్పీకర్ ;—పెద్దలు ముఖ్యమంత్రి గారు. ప్రతి పక్ష నాయకులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ ఒక విషయం మనవిచేస్తున్నాను. నిన్న మొన్నటివరకు మనమధ్యన ఉంటూ ఈనాడులేరంటే మానవజీవితం ఎంతఅస్థిరమో మనకు అర్థంఅవుతోంది. జీవితం బుద్బుదప్రాయం లాంటిది. మృత్యువు ఏరూపంలో ఎప్పుడు వస్తుందో చెప్పలేము. "జాతస్య; ధృవోమృత్యుం" అని గీతోపదేశం ఉంది. పుట్టిన వారు మరణించక తప్పదు. మరణించినవారు తిరిగి పుట్టకతప్పదు. కావున అనివార్యమైన ఈ చావు పుట్టుకల కోసం శోకించక తగదని గీతోపదేశం ఉంది, అనిత్యాని శరీనాని, యీ శరీరం నిత్యంకాదు. నిత్యమైనది సత్యమైనది; నాశనం లేనిది ఆత్మ ఒకటే ఉంది. ఆత్మ వేరు, శరీరంవేరు అని ఉపనిషత్తులు చెబుతున్నాయి. మనుష్యుడు చినిగిపోయిన వస్త్రాలనువిసర్జించి నూతన వస్త్రాలను ధరించినట్లే ఆత్మ కూడా చినిగిపోయిన శరీరాన్ని వదలివేసి నూతన శరీరాన్ని ధరిస్తుందని ఉపనిషత్తులు చెబుతున్నాయి. కనుక యిటువంటి అనిత్యమైన సహజమైన విషయాల పట్ల ధీరులు శోకమునొందకూడదనేది మనకు తెలిసిన సత్యమే. ఇటువంటి సందర్భములో వైరాగ్య భావాలు రావడం సహజం. ఒక విషయాన్ని మనవిచేస్తున్నాను. ఈ శరీరం కాని, భోగభాగ్యాలు కాని సిరి సంపదలు కాని రావు. కనుక అనిత్యమైన శారీరక వాంఛలకు మనుష్యుడు లోనుకాకుండా సత్యవర్తనుడై, నిష్కాముకుడై, ఫలాపేక్షరహితుడై తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించాలని తద్వారా తన జీవితానికి పరమార్థాన్ని, ప్రయోజనాన్ని చేకూర్చుకోవాలని మనము గుర్తు చేసుకోవాలి. మన మధ్య శ్రీ ఆంజనేయులుగారు లేకపోయినా వారి ఆత్మ ఉంది. కనుక వారి ఆత్మకు శాంతి ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటాము. మన సభ తరఫున శ్రద్ధాంజలి ఘటిద్దాము. అందుకోసం అందరూ 2 నిమిషములు మౌనంగా నిలబడాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Eli Anjaneyulu, Minister and member of the Andhra Pradesh Legislative Assembly and coveys its deep sense of sympathy to the members of the bereaved family"

(Pause)

The motion was adopted nem con.

re: Demise of Sri T. Panchajanyam, Deputy Chairman, Andhra Pradesh Legislative Council.

Mr. Speaker :—I move :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri T. Panchajaynam, Deputy Chairman, Andhra Pradesh Legislative Council and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

మిత్రులు పాంచజన్యంగారు నిన్ననే కన్ను మూసినారు. చాలా విచారించవలసినవిషయం. వారు చాలామందికి తెలుసు. వారు స్నేహశీలి. వారు అందరిని ఆకట్టుకొని కలసికట్టుగా ఉండేవారు. ఉత్సాహవంతులు. ఎప్పుడూ ఉల్లాసంగా ఉండేవారు. వారు యీ నాడు మన మధ్య లేరంటే చాలా బాధగా ఉంది. వారు మధ్య తరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి. వారు గుంటూరులో ఎ.సి. కాలేజిలో చదువుకొని పట్టభద్రులైనారు. వారు ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్.ఎల్.ఎం. డిగ్రీ తీసుకున్నారు. తర్వాత 1958 నుండి కౌన్సిల్‌లో మెంబరుగా ఉంటూ వచ్చినారు. వారు కొంతకాలం కౌన్సిల్‌లో లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా ఉన్నారు. ఇటీవల డిప్యూటి చైర్మన్‌గా ఉన్నారు. వారు హృద్రోగం వల్ల గత రాత్రి కన్ను మూసినారు. వారు యెంతో సంఘసేవాతత్పరత ఉన్న వ్యక్తి. అటువంటి వారు లేకపోవడం ముఖ్యంగా మన సమాజానికి యెంతయినా లోటు అని భావిస్తూ మన సభకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మనము కూడా సానుభూతిని తెలియచేద్దాము. అందరం ఒక నిమిషము మౌనంగా నిలబడాలని కోరుతున్నాను.

The question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri T. Panchajanyam, Deputy Chairman, Andhra Pradesh Legislative Council and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

(Pause)

The motion was adopted nem con.

re : Demise of Sri Nallapati Venkataramaiah former mem ber o Andhra Legislative Assembly.

Mr. Speaker :—I move ;

"This House places on record its deep sense of sorrow at the demise of Nallapati Venkataramaiah, former member of Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

3-20 p.m. శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యగారు ప్రథమ ఆంధ్ర అసెంబ్లీ స్పీకర్ గా పనిచేయడం అందరికీ తెలుసు. కాంపోజిట్ మద్రాస్ స్టేట్ లో వారు శాసన సభకు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. తరువాత ఆంధ్ర స్టేట్ శపరేట్ అయినపుడు ఆంధ్ర లెజిస్లేటివ్ అసెంబ్లీకి మొదటిసారిగా స్పీకర్ గా ఎన్నుకోబడ్డారు. స్పీకర్ గా వుండి వారు సత్ సాంప్రదాయాలను సృష్టించారు. వారు ప్రముఖ న్యాయవాది, జాతియవాది, గాంధేయవాదులు కూడా. అలాంటి వారు ఈనాడు మన మధ్య లేకపోవడం చాలా విచారకరం. వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని కలుగజేయాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ వారి మరణానికి సంతాపసూచకంగా ఒక నిముషము మౌనము పాటిద్దాము.

The question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Nallapati Venkatramaiah, former member of Andhra Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

(Pause)

The Motion was adopted nem con.

re: the demise of Sri R. Vemanna, former member of the A.P Legislative Assembly.

Mr. Speaker:—I move:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri R. Vemanna , former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

శ్రీ వేమన్నగారు గత ప్రభుత్వ మంత్రి వర్గములో విజయ భాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు సభ్యులుగా వున్నారు. దురదృష్టవశాత్తు వారు కారు యాక్సిడెంట్ లో 27-6-83న చనిపోయారు. అనంతపురం నుండి విశాఖపట్టణం వెళ్లేటప్పుడు తుని దగ్గర యాక్సిడెంట్ జరగడం వారు చనిపోవడం జరిగింది. ఇది చాలా బాధాకరమైన విషయం. వారు ఇంతవరకు జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా 1958 నుండి 1972 వరకు పనిచేశారు. వారు ఉరవకొండ నియోజకవర్గం నుండి శాసన సభకు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. వారు కూడా మంచి సేవాతత్పరత కలిగి ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనేవారు. అటువంటివారు ఈనాడు లేక పోవడం ఎంతయినా లోటు. వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి ఆత్మకు శాంతి కొరకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఒక నిముషము మౌనము పాటిద్దాము,

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri R.Vemanna, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

(Pause)

The Motion was adopted nem con.

re: the demise of Sri S. R.T. P. S. Veerapa Raju, former member of the A. P. Legislative Assembly.

Mr. Speaker :—I move :

"This Hous places on record its deep sense of sorrow at the demise of Sri S R.T P.S. Veerapa Raju, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

శ్రీ రాజుగారు శ్రీకాకుళము జిల్లాకు సంబంధించిన సాలూరు నియోజక వర్గము నుండి సభ్యులుగా, అసెంబ్లీలో వుండేవారు. వారు పాచిపెంట కవితా సమితికి ప్రెసిడెంట్‌గా పనిచేశారు. ట్రైబల్స్ వెల్‌ఫేర్ విషయంలో వారు ఎక్కువ శ్రద్ధ చూపేవారు, ప్రజాహిత కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొనేవారు. వారి ఆత్మకు శాంతి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి ఆత్మశాంతి కొరకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఒక నిముషము మౌనము పాటిద్దాము.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri S.R.T.P.S. Veerapa Raju, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of the members of the bereaved family."

(Pause)

The motion was adopted nem con.

re: the demise of Sri G. Narayana Reddy, former member of the A. P. Legislative Assembly.

Mr. Speaker :—I move:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri G.Narayana Reddy, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

శ్రీ జి. నారాయణరెడ్డి గారు అనంతపురం జిల్లా వాస్తవ్యులు. పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గమునుండి 1967లో శాసనసభకు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. దురదృష్టవశాత్తు వారు 1983, జూన్ 2వ తేదీన దారుణంగా హత్య చేయబడ్డారు. వారి అకాలమరణం చాలా బాధాకరం. వారు ప్రజాహిత కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొంటు, ఆ ప్రాంత ప్రజలకు సేవ చేస్తూ వచ్చారు. వారి ఆత్మ శాంతి కొరకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఒక నిముషము మౌనము పాటిద్దాము.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri G. Narayana Reddy, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

(Pause)

The Motion was adoptd nem con.

re: demise of Sri Peta Bapaiah, former member of A.P. Legislative Assembly.

Mr. Speaker :—I move:

"This House Places on record its deep sense of sorrow at the demise of Sri Peta Bapaiah, former member of the Andhra Pradesh Legislative Assemply and conveys its deep sense of sympathy to the membsrs of the bereaved family."

శ్రీ పేటా బాపయ్యగారు జాతీయవాది, స్వాతంత్ర్య సమరయోధులు. కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకా, గంపలగూడెం వాస్తవ్యులు. స్వాతంత్ర్యోద్యమములో పాల్గొన్నారు. కృష్ణాజిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకునకు డైరెక్టరుగా మూడు దశాబ్దాలు పనిచేశారు. ఖాదీ మూమెంట్సులో, సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొనేవారు. వారు చనిపోయేనాటికి 85 సంవత్సరాల వయోవృద్ధులు. అయినప్పటికి వారు ఇంకనూ కొన్నినాళ్ళుంటే, వారి సేవలు సమాజానికి అందే అవకాశము వుండేది, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వారి మరణముపట్ల సంతాప సూచకంగా ఒక నిముషము మౌనము పాటిద్దాం.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Peta Bapaiah, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

(Pause)

The Motion was adopted nem con.

re: the demise of Sri Sirla Brahmayya, former member of the A.P. Legislative Assembly.

Mr. Speaker :—I move.

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Sirla Brahmayya, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family,"

శ్రీ శిర్ల బ్రహ్మయ్య గారు మొన్ననే మద్రాసులో చనిపోయారు. దురదృష్టకరమేమిటంటే వారి భౌతిక కాయాన్ని తీసుకొని వస్తున్న కారుకు అక్సిడెంట్ జరుగగా అందులో వున్న వారి ఇద్దరి అల్లుళ్లు అక్కడికక్కడే చనిపోయారు. ఇది చాలా బాధను కలిగిస్తున్నది. వారు ఏలూరు పురపాలక సంఘ చైర్మన్‌గా వున్నారు. వారు అనేక ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొంటూ, ఏలూరు పట్టణాభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారు. ఇటీవల మద్రాసులోని దక్షిణ భారత హిందీ ప్రచార సభ సమావేశానికి వారు హాజరయినారు. ఆ సభకు వారు అధ్యక్షులు. ఆ తరువాత వారు మద్రాసులో చనిపోయారు. 1955లో శాసన సభ ఎన్నికలలో వారు ఏలూరు నుండి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. వారి మరణం చాలా బాధాకరంగా వుంది. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వారి మరణంపట్ల సంతాపసూచకంగా ఒక నిముషము మౌనము పాటిద్దాము.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Sirla Brahmayya, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

(Puase)

The Motion was adopted nem con.

re: demise of Sri K. Srinivasa Rao, former member of the A.P. Legislative Assembly.

Mr. Speaker :—I move:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri K. Srinivasa Rao, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

పెద్దలు శ్రీనివాస రావుగారు చనిపోవడం చాలా బాధను కలిగిస్తున్నది. వారు 1983 జూలై 8న చనిపోయారు. వారు అనేక ప్రజాహిత కార్యక్రమాల్లో సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు ఎంతో సేవ చేశారు. వారు లేకపోవటం సమాజానికి తీరని లోటు ఏర్పడింది. వారి కుటుంబానికి సభ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వారి మరణంపట్ల సంతాపసూచకంగా ఒక నిమిషము మౌనము పాటిద్దాము.

The question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri K. Srinivasa Rao, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family,"

(Pause).

The Motion was adopted nem con.

(Pause)

ఇంత మంది వ్యక్తులు మన మధ్య లేకపోయినందుకు సంతాపసూచకంగా సభను ఎల్లుండికి వాయిదా వేస్తున్నాను. మిగతా కార్యక్రమమంతా 12వ తేదీన వుంటుంది.

ఈ సభను 12-8-1983 వ తేదీ ఉదయం 8-30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

3-30 p.m. శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఈ సభను 12 వ తేదీవరకూ వాయిదా వేశామంటున్నారు. రేపు 11వ తేదీన సభను సమావేశపరచకపోవడానికి కారణం ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ :—బడ్జెట్ ఎల్లుండి తీసుకుంటున్నాము కనుక 11 వ తేదీన వేరే బిజినెస్ ఏమీ లేదు కనుక ఎల్లుండికి వాయిదా వేస్తున్నాను,

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—బడ్జెట్ ప్రజంటేషన్ వాయిదా పడినా వేరే సబ్జక్టులు తీసుకోవచ్చును కదా ?

మిస్టర్ స్పీకర్ :—బడ్జెటు ప్రజంటేషన్ ముందు ఏ కార్యక్రమం పెట్టుకో లేదు కాబట్టి ఎల్లుండి 12-8-1983 ఉదయం 8-30 గంటలకు సమావేశము అగుటకు నిర్ణయించడం జరిగింది.

3-32 p.m. Now the House stands adjourned to meet again at 8-30 a. m. on Friday, the 12th August, 1983,

The House then adjourned,